# జ్జిగాడి తెలివి

ల్లూరి మురళీమోహనరావు

లక్ష చెప్పు మనవాడిని ఇంజినేర్ని చెయ్యాల్సిందే.' అరిచాడు వెంకట్రావు.

'మీరు కోటి చెప్పండి. మనవాడిని డాక్టర్ని చెయ్యాల్సిందే.' అంతకంటే పెద్దగా అరిచింది. సుందరి.

'ఎందుకా వెధవ డాక్టరు చదువు? అస్తమానం నానారకాల రోగాల వాళ్ళ మధ్య కుళ్ళి కుళ్ళి చావాలి. పెళ్ళాం పిల్లలతో గడపడానికి వీలుండదు. అర్ధరాత్రి అపరాత్రి అనిలేకుండా ఎవడు ఎప్పుడు పిలిస్తే అపుడు పరిగెత్తాలి. సుఖమూ శాంతీ ఉండవు.'

'ఇంజనీరు చదువు మాత్రం ఏం బాగుండేడ్చింది? రాత్రింబగళ్ళు రాళ్ళు రప్పలు, సిమెంటు సున్నం, కూలీ నాలీ జనం మధ్య దుమ్ముకొట్టుకుంటూ బతకాలి. నయా పైసా విలువలేని బతుకు.'

'నీకసలు ఇంజినీర్ విలువ తెలియదు. ఇంజినీర్ దేశ ప్రగతికి చిహ్నం. పెద్ద పెద్ద డ్యాములు, ప్రాజెక్టులు, ప్లాంట్లు... ఇంజినీర్ పేరు శిలాక్షరాలలో ఉంటుంది వాటన్నిటి ముందు.'

'ఎంతపెద్ద ఇంజినీరైనా కాస్త దగ్గినా తుమ్మినా డాక్టరుదగ్గరకు పరిగెత్తాల్సిందే. అంతెందుకు? పదిమంది నిలబడ్డ చోటికి ఒకేసారి డాక్టరును, ఇంజినీరునూ రమ్మనండి. ఎవరికెక్కువ నమస్కారాలు లభిస్తాయో చూద్దాం.'

'నీదంతా వితండవాదం.'

'నీది ఒట్టి మొండివాదం.'

'నేను మగాణ్ణి'

'నేను ఆడదాన్ని'

'ఛీ... నీతో మాట్లాడటమే మహాపాపం. పంచమహాపాతకాలు చుట్టుకుంటాయి.

'ఛీ ఛీ ....మీ వంక చూడటమే పాపాతి పాపం. నేరుగా వైతరణిలో పడతారు.'

'పిచ్చిగా వాగకు. చెప్పు తీసుకుని కొడతాను.'

'కొడితే ఊరుకునే వారెవరూలేరు. చెప్పు నాకూ ఉంది.'

కురుక్షేత్రం కొద్దిలో తప్పింది. ఇద్దరూ ఎడ ముఖం పెడముఖం అయ్యారు.

రాత్రి తొమ్మిది గంటలైంది. వెంకట్రావుకు కడుపులో ఎలుకలు పరిగెడుతున్నాయి. సుందరి అలిగి పడుకుంది.

సుందరి వంక నాలుగైదు సార్లు చూశాడు. సుందరి బిగదీసుకుంది.

దంపతుల మధ్య చిలిపి తగాదాలొచ్చినపుడు తప్పెవరిదైనా ముందుగా మగవాడు రాజీ కొస్తేనే ముచ్చటగా ఉంటుంది. ఆ విషయం వెంకట్రావుకు బాగా తెలుసు.

'సుందూ... సుందూ డియర్.... మైడాళింగ్..' దుప్పటిని మెల్లగా లాగాడు.

సుందరి తనలో తనే నవ్వుకుంటున్నది. 'నన్ను తాకకండి' విసురుగా అన్నది.

'ఓకే డాళింగ్.. మనవాడిని తప్పకుండా డాక్టర్ని చేద్దాం.' అన్నాడు వెంకట్రావు.

నవ్వుతూ లేచింది. సుందరి. 'వద్దులెండి. మీ ఇష్ట ప్రకారం ఇంజినీర్ని చేద్దాం.' అన్నది.

'ఎందుకులే డాలీ .... డాక్టరైతే మనకు ఉచితంగా వైద్యం చేస్తాడు. అసలే డాక్టర్ల ఫీజులు మండిపోతున్నాయి. చెయ్యి పట్టుకుంటేనే వంద లొందలు గుంజుతున్నారు. మనవాడు డాక్టరైతే మనకు బోలెడంత ఆదా.'

'ఎందుకులెండి. మీరన్నట్టు వాడు ఇంజినీరైతే మనకు దగ్గరుండి ఇల్లు కట్టించి పెడతాడు.'

'అలాగే.. ఏదొకటి చేద్దాం. ముందసలు నీకు నెల తప్పాలి కదా. పెళ్ళై మూడేళ్ళు గడిచినా ఇంకావిశేషం ఏమీలేదని మా అమ్మ తెగ సతాయిస్తున్నది. లేచి వంట సంగతి చూడు' లేస్తూ అన్నాడు వెంకట్రావు.

★★★

ఆ తరువాత కొంతకాలానికి సుందరి పండంటి బిడ్డను కన్నది. బాబు ముద్దుగా బొద్దుగా ఉన్నాడని బుజ్జిగాడు అని పిలవసాగారు.

బుజ్జిగాడి ముద్దు మాటలకు మురిసి పోయే సుందరి వెంకట్రావులు ప్రపంచంలోని అత్యంత బాలమేధావులలో బుజ్జిగాడు ఒకడనే నిర్ణయానికి వచ్చేశారు.

మూడేళ్ళు నిండగానే ఇరవైవేలు డొనేషన్ కట్టి ఒక ఇంగ్లీష్ మీడియం కాన్వెంట్లో చేర్చారు. బుజ్జిగాడు ఇంటా బయటా ఇంగ్లీష్‌లోనే మాట్లాడాలని శాసించారు.

'బాబును మనం ఎంత ముద్దు చేసినా చదువు విషయంలో మనం చాలా స్ట్రిక్టుగా ఉండాలి. నెలకు ఆరువందలు ఫీజు కడుతున్నది బోడి తెలుగులో మాట్లాడటానికి కాదు. తెలుగులో మాట్లాడితే చితగ్గొట్టు.' సుందరితో చెప్పాడు వెంకట్రావు.

సుందరికి ఇంగ్లీషు బాగా రాదు. కొంచెం ఇబ్బందిగానే ఉన్నా బుజ్జిగాడు 'మమ్మీ' అనగానే వాడికి సగం ఇంగ్లీషు వచ్చిందని సంబరపడేది. అమ్మ.. నాన్నా.. అని పిలిస్తే చావగొట్టేది. అప్పుడు మాత్రం బుజ్జిగాడు 'అమ్మా' అని తెలుగులోనే ఏడ్చేవాడు.

విచిత్రంగా బుజ్జిగాడికి అక్షరాలు రాకపోయినా పరీక్షల్లో మార్కులు మాత్రం నూటికి నూరు వస్తుండేవి. వాటిని చూసి దంపతులిద్దరూ తెగ మురిసి పోతుండేవారు. పిల్లలను ఆకర్షించడానికి, తల్లి దండ్రులను దోచుకోవడానికి స్కూలు వాళ్ళు ఇలాంటి జిమ్మిక్కులు చేస్తుంటారని అమాయకులైన పేరెంట్స్‌కు తెలియదు. తమ పిల్లలు బాల మేధావులని మురిసి పోతుంటారు.


బుజ్జిగాడు ఒట్టి అల్లరి పిల్లాడిగా పేరు తెచ్చుకున్నాడు. వీధిలోని వారెవరూ తమ పిల్లలను బుజ్జిగాడితో ఆడుకోవడానికి పంపడంలేదు. అయితే తమ కొడుకు తెలివితేటలకు అసూయపడే వారలా చేస్తున్నారని సుందరి, వెంకట్రావు భావించేవారు.

బుజ్జిగాడు ఐదవ తరగతి స్కూల్ ఫస్టొచ్చాడు. దాంతే బుజ్జిగాడిని మించిన వాడు కాలనీలో ఎవడూలేడని ధృవీకరించుకున్నారు దంపతులు.

వేసవి సెలవుల్లో సుందరిని, బుజ్జిగాడిని తీసుకుని బెంగుళూర్ టూర్ వెళ్ళి వస్తూ వస్తూ అత్తగారింటికి వెళ్ళాడు.

మామగారు మురిసిపోయి బుజ్జిగాడిని ముద్దాడి 'ఏది నాయనా.. వేమన పద్యం ఒకటి చెప్పి అర్థ తాత్పర్యాలు వివరించు' అన్నాడు.

'వేమనా? ఎవరాయన ? ' కళ్ళింత లావు చేసి అన్నాడు బుజ్జిగాడు.



తాతగారు ఆశ్చర్యపోయారు.

'పోనీ బాబూ.... పన్నెండో ఎక్కం వల్లించు. నీ నోటి నిండా సున్నుండలు పెడతాను.' అన్నారు.

'ఎక్కమా? ఎక్కమేంటి తొక్కలాగా?' అన్నాడు బుజ్జిగాడు.

తాతగారితో పాటు మిగిలిన వారు కూడా ఆశ్చర్యపోయారు.

'ఎక్కమంటే టేబుల్‌రా' అందించింది సుందరి.

'టేబులా! మరి కాలిక్యులేటర్ కావాలి కదా మమ్మీ' అన్నాడు బుజ్జిగాడు.

'ఇవేం చదువులమ్మాయ్.... అయిదో క్లాసు చదివేవాడికి వేమన పద్యం రాదా?' అన్నారు తాత గారు.

'షేమ్ షేమ్' అరిచింది రెండవ తరగతి చదువుతున్న సుందరి అన్నయ్య కూతురు రమ్య.

బుజ్జిగాడికి రోషం పొడుచుకొచ్చింది.

' ఏదీ ... నువ్వు చెప్పవే చూద్దాం.' అరిచాడు.

ఆ పిల్ల వెంటనే ఏభై వేమన పద్యాలు, ఇరవై ఎక్కాలు తడుముకోకుండా పది నిముషాల్లో చెప్పింది.

అందూ చప్పట్లు కొట్టారు. సుందరి వెంకట్రావుల ముఖాలు కందగడ్డలయ్యాయి.

' ఏంటమ్మాయ్ ఇది? ఆ వయసులో మాకు రామాయణ మహాభారతాలు, నాలుగు శతకాలు, పెద్దబాల శిక్ష కంఠోపాఠం అయ్యేవి. పల్లెల్లో పది రూపాయలు ఫీజా తీసుకుని చెప్పే చదువులే ఎంతో నయమే. పిల్లలకు చదువుతో పాటు లౌకిక జ్ఞానం ఒకేసారి పెంపొందేలా విద్యావిధానం ఉండాలి. వీడిని ఇక్కడ ఉంచి వెళ్ళు. వజ్రాన్ని చేస్తాను' అన్నారు తాతగారు.

తలకొట్టేసినట్లైంది దంపతులకు. తప్పంతా టీచర్లదేనని దుమ్మెత్తి పోశారు.

ఆరవ క్లాసు అత్తెసరుమార్కులతో పాసై ఏడోక్లాసులో చేరాడు బుజ్జిగాడు. తమ సుపుత్రుడి తెలివి తేటలమీద ఏమాత్రం నమ్మకం సడలలేదు దంపతులకు. మార్కులు తక్కువొస్తే టీచర్లకు పేపర్లు దిద్దడం రాదని, బుజ్జిగాడికే చదువు రాక పోతే ఇక దేశంలో మరెవరికీ చదువు రాదని తీర్మానించేవారు.

హాఫ్ ఇయర్లీ ఎక్జామ్స్‌లో మార్కులు మరీ తక్కువ రావడంతో ప్రిన్సిపాల్‌తో మాట్లాడదా మని స్కూలుకు వెళ్ళారు దంపతులు.

రాష్ట్రపతి ఛేంబర్స్ కంటే లక్జూరియస్‌గా ఉన్నది ప్రిన్సిపాల్ గది.

'రండి.. రండి.. నేనే మీకు సర్క్యులర్ పంపుదామనుకుంటున్నాను. మీరే వచ్చారు. ప్లీజ్ టేక్‌యువర్ సీట్స్' నవ్వుతూ అన్నది మేడమ్.

'వాట్స్‌ది మాటర్ మేడమ్?' అడిగాడు వెంకట్రావు.

నాకు ఇంగ్లీషు అర్థం కాదు. స్లీవ్‌లెస్ జాకెట్టును చూడగానే చొంగ కారుస్తూ ఇంగ్లీషుకు తాళం వేస్తారు. తెలుగులో వాగండి' భర్త తొడగిల్లింది సుందరి.

'దిస్ ఇయర్..' అని సుందరి వైపు చూసి ' ఈసంవత్సరం సెవెన్త్ క్లాస్‌లో మన స్కూలుకు ఒక స్టేట్ ర్యాంక్ తెప్పించాలనుకుంటున్నా. దానికి చాలా ఖర్చౌతుంది. అంద పెంచాలని నిర్ణయించాం.' మేడమ్.

'ఎంత మేడమ్?' అడిగాడు వెంక

'ఇకనుంచీ మంత్లీ ఎయిట్ హ సుందరి వైపు చూసి నెలకు ఎనిమి మేడమ్' అన్నది మేడమ్.

'మీరు మావారికి ఇంగ్లీష్‌లో తెలుగులో చెబుతున్నారు. నాకూ అర్థమౌతుంది' అన్నది కోపంగా సుందరి.

'అబ్బెబ్బె .. నా ఉద్దేశ్యం అది కాదు మేడమ్ నాలిక కరుచుకుంది మేడమ్.

'అది సరే మేడమ్... మావాడు అన్ని సబ్జెక్ట్స్‌లో చాలా పూర్‌గా ఉన్నాడు. వాడికి ఏసబ్జెక్ట్‌లోనూ ఫిఫ్టీ పర్సెంట్ దాటడంలేదు.' కంప్లెయింటిచ్చాడు వెంకట్రావు.

'యా ... యా... అదీ నిజమే ... ' అని కంప్యూటర్ వైపు తిరిగి కొంచెం సేపు బ్రౌజ్ చేసి 'మీ వాడు చాలా మైల్డ్‌గా ఉంటాడు. క్లాసులో విపరీతంగా అల్లరి చేస్తాడు. లెసన్స్ చెప్పేటపుడు సరిగ్గ వినడు..' చెప్పింది మేడమ్.

' అలా అనకండి... మా వాడు ఎంత యాక్టివో మాకు తెలుసు వాడు ఏక సంధాగ్రాహి.'

'పొరపడ్డారు. మీ వాడు హోమ్ వర్క్స్ అసలు చెయ్యడు. పైగా జ్ఞాపకశక్తి చాలా తక్కువ.'



...పం వచ్చింది.

...జ్ఞాపకశక్తి తక్కువా? య...
...రెండు సంవత్సరాల క్రితం
...మా పత్రికలో చిరంజీవి
... చదివాడు. ఎప్పుడడగండి
...డు జన్మించాడు? అతని
...డ్రులు, అన్నదమ్ములు,
...ళ్ళు, తిథి రాశి, లగ్నం ఎంతవరకు
...? ఎక్కడ చదివేడు? సినిమాల్లోకి ఎప్పుడొచ్చాడు? ఎన్ని సినిమాల్లో నటించాడు? ఎన్ని హిట్లు? ఎన్ని ఫట్లు? అతనికి పెళ్ళెప్పుడైంది? పిల్ల లెంతమంది? వాళ్ళేం చదువుతున్నారు? మొత్తం గుక్కతిప్పుకోకుండా చెబుతాడు. జ్ఞాపకశక్తి లేకపోతే ఇదెలా సాధ్యం?' నిలదీసింది.

ఏం చెప్పాలో తోచక దిక్కులు చూసింది మేడమ్.

'మా టీవీలో అరవై నాలుగు ఛానెల్స్తొస్తాయి. ఏ ఛానెల్లో ఏమొస్తుందో అర్ధరాత్రి నిద్ర లేపి అడిగినా చెప్పగలడు. వాడికి జ్ఞాపక శక్తి లేదంటారేంటి? మీ టీచర్లకు చదువు చెప్పడం రాదు. అందరూ ఇంటర్ ఫెయిలై ఇళ్ళలో అంట్లు, చెంబులు తోముకునేవాళ్ళు.' అరిచాడు వెంకట్రావు.

మేడమ్ తెల్లబోయింది. 'వాడికి జనరల్ నాలెడ్జి కొంచెం తక్కువగా .. ' గొణిగింది.

'ఓ...నాన్సెన్స్...మావాడి మీదనే మీరు కంప్లెయింట్లిస్తున్నారంటే.. అయామ్ సారీ.. మీ ఎఫిషియన్సీని డౌట్ చెయ్యవలసి వస్తున్నది. మీరు గనుక ఇంప్రూవ్ చెయ్యలేకపోతే ...' అంటున్నాడు వెంకట్రావు.

మేడమ్‌కి భయమేసింది. వెంకట్రావు కాస్తో కూస్తో పలుకుబడిగలిగినవాడు. బుజ్జిగాడిని స్కూలు మార్పించాడంటే మరో పాతికమంది మార్పిస్తారు. మంచి మాటలతో సాగనంపాలని భావించింది.

'ఓకే సార్... మా టీచర్స్‌ను తప్పకుండా మార్పిస్తాం. కేరళ నుండి మంచి మంచి టీచర్స్‌ను రప్పిస్తాం అవసరమైతే స్పెషల్ ట్రెయినింగిప్పిస్తాం. మీవాడికి తప్పకుండా ర్యాంక్ తెప్పిస్తాం.' అన్నది.

దంపతుల ముఖాలు ప్రసన్నమయ్యాయి.

'నాదో చిన్న సజెషన్....పిల్లలకు చదువుతో పాటు ప్రపంచజ్ఞానం కూడా డెవలప్ కావాలి. అందువల్ల నాల్రోజులు హాలిడేస్ వచ్చినపుడు ఏదైనా టూర్ తీసికెళ్ళి అక్కడి వింతలు, విశేషాలు హిస్టరీ స్టడీ చేయించడం మంచిది' అన్నది మేడమ్.

'ష్యూర్... రేపు సంక్రాంతి శెలవుల్లో అలా తిరుపతి వరకూ వెళ్ళి రావాలనుకుంటున్నాం. మీ సజెషన్ పాటిస్తాం' లేచాడు. వెంకట్రావు.

కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతి బయలుదేరారు ముగ్గురూ. 'బుజ్జీ... ఇపుడు నీ జనరల్ నాలెడ్జికో పరీక్ష. మనరైలు ఏ స్టేషన్లో ఆగితే ఆ స్టేషన్ పేరు నువ్వీ డైరీలో నోట్ చెయ్యాలి. అలా చేస్తే హైదరాబాద్ తిరుపతి మధ్య ఏమేం ప్రముఖ స్టేషన్లున్నాయో నీకు తెలుస్తుంది' చెప్పాడు వెంకట్రావు.

'స్టేషన్ పేరు నాకెలా తెలుస్తుంది డాడీ...?' అడిగాడు బుజ్జిగాడు.

'ప్రతి స్టేషన్లో ఐదారు చోట్ల స్టేషన్ పేరు మూడు భాషల్లో తాటికాయంత అక్షరాలలో రాసి ఉంటుంది. ప్రతి కంపార్ట్‌మెంటులోంచీ కనిపిస్తుంది' వివరంగా చెప్పాడు వెంకట్రావు.

'అలాగే డాడీ...' ఉత్సాహంగా అన్నాడు బుజ్జిగాడు.

స్టేషన్లో రైలు అగగానే డైరీ తీసి పేరు రాయసాగాడు బుజ్జిగాడు నాలుగు స్టేషన్లు దాటిన తరువాత ' ఏదిరా.. ఒక సారి పేర్లు చదువు.' అడిగింది సుందరి.

'ఊహు.. ఇపుడు కాదు. తిరుపతి వెళ్ళిన తరువాత' డైరీ దాచుకుంటూ చెప్పాడు బుజ్జిగాడు.

'మనవాడు పెద్దయ్యాక అరుణ్‌శౌరీ, కుల్‌దీప్ నయ్యర్ అంతవాడౌతాడు.' నవ్వుతూ అన్నాడు వెంకట్రావు.

తిరుపతి చేరాక అడిగాడు వెంకట్రావు.

'ఏది బుజ్జీ... మన రైలు ఎక్కడెక్కడాగిందో చెప్పు?'

'డాడీ.. మొట్టమొదట మన రైలు మూత్రశాలల దగ్గరాగింది. తరువాత మరుగుదొడ్డు, ప్రయాణీకుల విశ్రాంతి గది, మళ్ళీ మూత్రశాలలు, మరుగుదొడ్ల దగ్గరాగింది.'

వెంకట్రావు తల తిరగసాగింది. 'మరుగుదొడ్లేందిరా?' నీరసంగా అన్నాడు.

'యస్ డాడీ.... మన కంపార్ట్‌మెంటాగిన చోట కనిపించిన బోర్డులివే. ఆ తరువాత మన రైలు వరసగా దొంగలున్నారు జాగ్రత్త, మూత్రశాలలు, మరుగుదొడ్లు, మళ్ళీ మూత్రశాలలు, ఇచ్చట ఉచ్చలు పోయరాదు, మళ్ళీ మరుగుదొడ్లు, తరువాత మూత్రం చెయ్యరాదు, మరుగుదొడ్లు, మరుగుదొడ్లు, మళ్ళీ స్త్రీల మూత్రశాల, మరుగుదొడ్లు... అబ్బబ్బ... ఈ మూత్రశాలలు, మరుగుదొడ్లు స్టేషన్లో ఇన్ని ఉన్నాయేం డాడీ?' విసుగ్గా అడిగాడు బుజ్జిగాడు.

సుందరి అప్పటికే స్పృహ తప్పి పడిపోయిందని గమనించని వెంకట్రావు గుడ్లు తేలవేస్తూ తానూ విరుచుకు పడిపోయాడు.

# వేసవి జాగ్రత్తలు

మళ్ళీ వేసవి వచ్చేసింది. ఎండలో తిరగడం తప్పని సరి అయినవాళ్ళు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వడ దెబ్బ కొట్టకుండా నెట్టుకురావచ్చు.

- ఎండలో తిరిగి ఇంటికి వచ్చాక, ఎంత దాహంగా వున్నా పది నిమిషాలాగి మాత్రమే మంచినీళ్ళు తాగాలి.
- ఎండలో తిరిగేవారు కొబ్బరి నీరు, తాటి ముంజలు, పల్చటి మజ్జిగ, గంజి, రాగి మాల్ట్ లాంటివి తీసుకుని ఎండలోకి వెళ్ళాలి.
- ఎండలో తిరగడం వల్ల చెమట ద్వారా నీరు పోయి వుంటుంది కాబట్టి, రోజుకి కనీసం 10 లీటర్ల నీరు తాగాలి,
- ఎలక్ట్రాల్ పొడిని, నీళ్ళలో కలిపి తీసుకోవడం ద్వారా చెమట ద్వారా పోయే, ఉప్పు, ఇతర ఖనిజ లవణాలు తిరిగి పొందవచ్చు.
- సొరియాసిస్ ఎగ్జిమా అనే చర్మరోగం వున్న వారు ఎండలో తిరగకపోవడం మంచిది.
- వేడి చేసే వస్తువులైన ఆవకాయ, మసాలాలు, చికెన్, ఆల్కహాల్ లాంటివి వేసవిలో మానేయడం మంచిది.
- ఆడుకునే పిల్లలకి గ్లూకోజ్ లేదా ఎలక్ట్రాల్ లని వేసవిలో ఇవ్వడం మంచిది. ఏడాది లోపు పిల్లలకి గత రాత్రి నీళ్ళలో నానేసిన ఎండు ఖర్జూరపు పళ్ళ నీటిని మధ్యాహ్నం తాగించడం మంచిది.
- పచ్చి మామిడికాయలని నిప్పుల మీద కాల్చి ఆ గుజ్జుని, కొద్దిగా పంచదారని నీళ్లలో కలిపి ఆ రసాన్ని తీసుకున్నా వడ దెబ్బ నుంచి తట్టుకోవచ్చు.

## వడదెబ్బ లక్షణాలు

చెమట ఎక్కువై, నోరు తడారిపోయుంటుంది. దాహం పోదు. వాంతులవవచ్చు. నిస్సత్తువతో కూడిన మెంటల్ కన్ఫ్యూజన్. ఒకోసారి స్పృహతప్పడం జరుగుతూంటుంది. గుండె కొట్టుకునే వేగం రెట్టింపవుతుంది. 104 డిగ్రీల దాకా జ్వరం రావచ్చు. బి.పి. తగ్గవచ్చు. 4-5 రోజులు విశ్రాంతి తీసుకుంటూ డాక్టర్ దగ్గరికి చికిత్స తీసుకుంటే వడదెబ్బ నుంచి కోలుకోవచ్చు.

పూర్తిగా కోలుకునే దాకా కొబ్బరి నీరు, ఎలక్ట్రాల్, లేదా గ్లూకోజ్ నీరు ఇవ్వాలి. జ్వరం 106 డిగ్రీలు ఆపైన వుంటే నుదుటి మీద యూడికోలోన్ లేదా నీటిలో తడిపిన బట్టని ఆర వేస్తుండాలి.